వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



అసెంబ్లీ లో నిర్వహించిన ఎమ్మెల్యే ల వర్క్ షాప్ లో పాల్గొన్న మంత్రి మండిపల్లి

## విద్యార్థినిని చితకబాదిన ఉపాధ్యాయుడు. స్పృహ కోల్పోయిన విద్యార్థి.

## ఆందోళనలో విద్యార్థి తల్లిదండ్రులు



**సుండుపల్లి, నవంబర్ 12,**
మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విగ్నేష్ అనే విద్యార్థి ని లోకేష్ అనే ఉపాధ్యాయుడు చితకబాదిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల వద్దకు వచ్చి తమ పిల్లాడిని ఎందుకు కొట్టారంటూ ధర్నా చేశారు. తమ కుమారు విగ్నేష్ ఏమి తప్పు చేశాడు చెప్పాల్సిందిగా వారు ఉపాధ్యాయులను నిలదీశారు. ఈ క్రమంలో ఉపాధ్యాయుడు లోకేష్ అక్కడి నుంచి ఉడాయించగా మిగిలిన ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు తో జరిగిన సంఘటనను చెప్పి వారిని శాంతపరిచే పనిలో పడ్డారు. విద్యార్థిని ఎందుకు కొట్టాడనే విషయం తెలియాల్సి ఉంది.



## సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేప్పుడు విజ్ఞతతో వ్యవహరించండి

- కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే పోస్టులు ఎట్టి పరిస్థితుల్లో పెట్టకండి
- సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చర్యలు తప్పవు
- అన్నమయ్య, కడప జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు

**కడప క్రైం, నవంబరు 12, ప్రభాతవార్త:**
ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రాం, యూట్యూబ్ తదితర సోషల్ మీడియాలలో పోస్టులు పెట్టేటప్పుడు విజ్ఞతతో వ్యవహరించాలని అన్నమయ్య, కడప జిల్లాల ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చే విధంగా వ్యక్తిగత పేరుపైన ఫోటోలు మార్ఫింగ్ చేసినా, మాన అభిమానాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టినా, అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనాలోచితంగా పోసఫ్టులు పెట్టడం వల్ల జరిగే కీడలును గుర్తించాలన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యకర, అభ్యంతరకర పోస్టులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. తమ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటూ లక్ష్యాలను అనాలోచితంగా పోస్టులు పెట్టి ఇబ్బందులకు గురికాకూడదని హెచ్చరించారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉన్నామని ఇతరులతో గుర్తింపు పొందేందుకు విద్వేషాలు రెచ్చగొడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రోత్సహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ నెటిజన్లను హెచ్చరించారు.

## అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవాలను విశ్వ వ్యాప్తం చేయాలి..!..




- .రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి హర్షవర్ధన్..
- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ఉరుసు మహోత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం..
- ఈనెల 16, 17వ తేదీల్లో కన్నుల పండుగగా గంధం, ఉరుసు మహోత్సవాలు..

**కడప, నవంబర్ 12 ప్రభాతవార్త:**
కడప ఖ్యాతిని విశ్వ వ్యాపితం చేసేలా.. అమీన్ పీర్ దర్గా మహోత్సవాలను ఎలాంటి కొరత లేకుండా అత్యంత గణనీయంగా నిర్వహించాలని.. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి హర్షవర్ధన్.. దర్గా ఉత్సవ కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో.. అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిలుగా జిల్లా కలెక్టర్ తోపాటు... జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, ఆర్డీవో జాన్ ఇర్విన్, నగర కమీషనర్ మనోజ్ రెడ్డి హాజరయ్యారు. .... ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి హర్షవర్ధన్ మాట్లాడుతూ.. కడప ఖ్యాతిని దేశ విదేశాల్లో ప్రతిబింభించేలా గతంలో కంటే ఈ ఏడాది ఉరుసు ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రెవెన్యూ, సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని రకాల ఏర్పాట్లను పూర్తిచేసి.. ఉరుసు. మహోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అలాగే పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని, ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు.





ప్రభుత్వ వ్యక్తులుగా ముగ్గురికి దక్కిన అవకాశం టిడిపి తరపున కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు అవకాశం లభించింది

## నూతన జిల్లా రెవిన్యూ అధికారిగా భాద్యతలు చేపట్టిన యం. విశ్వేశ్వర నాయుడు..



**కడప, నవంబర్ 12 ప్రభాతవార్త:**
: వైఎస్ఆర్ జిల్లా నూతన జిల్లా రెవిన్యూ అధికారిగా యం. విశ్వేశ్వర నాయుడు మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో డిఆర్వోగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసి అదితి సింగ్ ఆదేశాలు, సూచనల మేరకు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో .. పారదర్శకంగా విధులను నిర్వరిస్తామన్నారు. అంతకు ముందు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గారిని కలసి బొకేను అందించారు. 1995 బ్యాచ్ లో ప్రొబేషనరీ డిప్యూటీ తహాశీల్దార్ గా విధులలో చేరినప్పటినుంచి వివిధ హోదాల్లో, వివిధ జిల్లాల్లో పనిచేస్తూ ఏపీసీఆర్డీఏ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తూ ప్రస్తుతం డిఆర్వో గా ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది కలసి తమ శుభాకాంక్షలను తెలియచేశారు.

## సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ చామకూరు శ్రీధర్



**పుల్లంపేట, నవంబర్ 12 ప్రభాతవార్త:**
ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చామకూరు శ్రీధర్ అధికారులను ఆదేశించారు. పుల్లంపేట మండలం ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం మండలస్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సెక్రటరీలు, విఆర్ఓలతో విడివిడిగా సమీక్షలు జరిపారు. సమీక్షల్లో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే వినతులు, ఎంఎస్ఓపి, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే ఆర్జీలు, రెవిన్యూ సమస్యలు, ఎన్టీఆర్ జియో ట్యాగిన్ తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడూతూ అర్జీదారులు ఇచ్చిన అర్జీలను క్షేత్రస్థాయికి వెళ్ళి పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చేందే విధంగా పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే వినతులను ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. విద్యార్థులకు అపారు ఐడిల జనరేషన్‌కు సంబంధించి మాట్లాడుతూ ఎంఇఓలు, ఎంపిడిఓలు సమన్వయంతో త్వరగా జనరేట్ చేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ హౌసింగ్, జిమో ట్యాగి గురించి సమీక్షిస్తూ హౌసింగ్ శాఖ అధికారులు, సిబ్బంది, ఎంపిడిఓలు సమన్వయం చేసుకోని పురోగతి సాధించాలన్నారు. అనంతరం పలువురు అర్జీదారులు కలెక్టర్‌కు అర్జీలను అందజేశారు. వాటిలో కొన్నింటిపైన ఆర్డీఓకు మరికొన్ని డిఎల్‌పిఓకు, మరికొన్ని సంబంధిత అధికారులకు పరిశీలించాల్సిందిగా అర్జీపై వ్రాసి ఆదేశించారు. ఎంపిడిఓ కార్యాలయం బయట గత ప్రభుత్వంలో వ్యవసాయ భూములకు జగనన్న పేరుతో ముద్రించిన సర్వే నంబర్ రాళ్లను ఆయన పరిశీలించి వాటిని ఏ విధంగా తొలగించాలి అన్న విషయాలను వివరించారు. అనంతరం మిషన్‌తో జగనన్న పేరును సర్వే నంబర్ రాళ్ల నుండి తొలగిస్తుండగా ఆయన పరిశీలించారు. అనంతరం పుల్లంపేట మండలం దేవసముద్రం గ్రామం నుండి ప్రజా సమస్యల పరిష్కారం వేదిక ద్వారా వచ్చిన భూసమస్య పరిష్కారం కోసం దేవసముద్రం గ్రామం చేరుకొని అక్కడ పిర్యాదుదారులతో ఆయన సమస్యపై ఆరా తీశారు. సమస్యకు సంబంధించిన వివరాలను వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఇన్‌ఛార్జ్ ఆర్డీఓ పుల్లంపేట తహసిల్దార్‌తో కలిసి సమస్య పరిష్కారం కోసం క్షేత్రస్థాయికి వెళ్ళి పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది ఈ సమీక్షా సమావేశంలో రాజంపేట ఇన్‌ఛార్జ్ ఆర్డీఓ లీలారాణి, పుల్ల ంపేట తహసిల్దార్, ఎంపిడిఓ, భూ సర్వే శాఖ ఎడి భరత్, వైద్యాధికారి శేఖర్, మండల ఆధికారులు, ఐసిడిఎస్ అధికారులు, విఆర్ఓలు, పంచాయితీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల ప్రాణాలతో చెలగాటమాడిన

# ప్రభుత్వాసుపత్రి సిబ్బంది



: కాలం చెల్లిన మందుల పంపిణీపై విచారణ చేపట్టిన అధికారి

: బాద్యులపై చర్యలు తప్పవన్న డీసీహెచ్ఎస్ హిమబిందు

**బద్వేలు,నవంబర్12 (ప్రభాతవార్త):**
ప్రజలు మెరుగైన సేవలందుతాయనే నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తున్నరోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది ఇచ్చిన మందులు పిల్లల ప్రాణాలమీదకు తెచ్చింది. పట్టణంలోనిజితేష్ కుమార్ అనే 4 సంవత్సరాల బాబు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో తల్లిదండ్రులు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స చేసిన వైద్యులు మందులు రాయడంతో ఆ చీటిని అక్కడ పనిచేసే సిబ్బందికి ఇవ్వగా కాలం చెల్లిన మందులను తండ్రికి ఇవ్వడంతో అవి ఇంటికి తీసుకెళ్లి బాబుకు తాపించడంతో అస్వస్థతకు గురయ్యాడు. దీంతోఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అనంతరం ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియడంతోమంగళవారం డీసీహెచ్ఎస్ హిమబిందు ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. మొదటగా మందులు రాసిన వైద్యులతమాట్లాడాక మందులు అందించిన ఉద్యోగిని విచారించారు. అస్వస్థతకు గురైన జితేష్‌కుమార్ తల్లిదండ్రులను పిలిపించివిషయాన్ని అడిగి తెలుసుకున్నారు. విచారణ అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మందుల దిగుమతి చేసుకునే సమయంలో అక్కడ పనిచేసే సిబ్బంది పొరపాటు వలన కాలం చెల్లిన మందులను పంపిణీ చేసినట్లు స్పష్టంగా తెలిసింది. కానీ ప్రభుత్వాసుపత్రికి వచ్చే మందులను పరిశీలించి ఎక్స్పైరీ తేదికి ముందే వాటిని తొలగించడం జరుగుతుంది. అయితే పొరపాటు ఎక్కడ జరిగిందో తెలియదు కాని బాబుకు ఇవ్వడం అవి బాబుతో పాటు అతనితండ్రి కూడా తాగడం జరిగింది. అయితే ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదన్నారు. కాలం చెల్లిన మందులు ఎందుకుఅక్కడ ఉన్నాయనేదానిపై పూర్తి విచారణ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒకవేళ తప్పు చేసినట్లు తెలిస్తే బాధ్యులపైచర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఏ ఆసుపత్రిలో ఇలాంటి జరగలేదని, ఇకపై ఇలాంటి సంఘటన జరగకుండా సిబ్బంది అప్రమత్తమయ్యేలా చూస్తామన్నారు. జరిగిన సంఘటన బాధాకరమని దీనిపై పూర్తి విచారణచేసి అసలు విషయం తెలుసుకుని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## నిర్దేశించిన బుకింగ్ కేంద్రాల్లో ఇసుక పంపిణీ

- ఇసుక బుకింగ్, సరఫరాపై.. డి ఎల్ ఎస్ సి(జిల్లా స్థాయి ఇసుక కమిటీ) సమావేశం..
- ఇసుక సరఫరా సంబంధిత అంశాల సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నెం : 08562 246344..

### .. ..జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి..



**వైఎస్సార్ జిల్లా,నవంబర్ 12 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ ప్రక్రియను జిల్లాలో నిర్దేశించిన బుకింగ్ కేంద్రాల్లో సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ ఇసుక బుకింగ్, సరఫరా,ఇసుక లభ్యత వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి డి ఎల్ ఎస్ సి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.. మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఏడూ ఇసుకరీచుల్లో, రెండు డీసెల్ టేషన్ పాయింట్ల వద్ద దాదాపు పది లక్షల మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందని తెలిపారు.ఇసుక రేవులు, స్టాక్ పాయింట్ల వద్ద ప్రభుత్వం నిర్ణయించిన రేట్ కార్డుల వివరాలను విసిబిలిటీ బోర్డుల ద్వారా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే జిల్లాలోని ఇసుక రీచుల వద్ద ఎంత క్వాంటిటీ బుక్ చేసుకుంటున్నారు.ఎంత నిల్వ ఉంటుంది రోజువారి డేటాను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ స్థానిక అవసరాల కోసం ఉచితంగా ఇసుకను తీసుకొళ్లేవారి వివరాలు, వెహికల్ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

- పంపిణీ చేయకుండానే నల్ల బజారుకు తరలించిన గత డీలర్లు
- డీలర్ల లోటు స్టాకును పాఠశాల ఓపీ కోటాలో చూపిస్తున్న వైనం
- మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు అందని పూర్తిస్థాయి సరఫరా
- వత్తాసు పలుకుతున్న గోడౌన్ ఇన్‌ఛార్జిలు
- సమస్య తెలిసినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు

## పాత పాపం.. విద్యార్థులకు శాపం




**పులివెందుల, నవంబరు 12, ప్రభాతవార్త**
గత ప్రభుత్వంలో ఉన్న రేషన్‌డీలర్లు చేసిన పాత పాపం కాస్తా.. ప్రస్తుతం విద్యార్థుల పట్ల శాపంగా మారింది. ప్రతినెలా మధ్యాహ్న భోజన పథకానికి అవసరమయ్యే బియ్యం ఆయా పాఠశాలలు కలిగిన ప్రాంతాల్లోని డీలర్ల వద్ద నుండి మధ్యాహ్న భోజన పథకం ఏజన్సీలు తీసుకువెళ్లి మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు పెట్టవలసి వస్తుంది. అయితే గత ప్రభుత్వంలో కొంతమంది డీలర్లు చేసిన తప్పులను విద్యార్థులపై నెట్టడంతో అదికాస్తా విద్యార్థులకు శాపంగా మారింది. గత డీలర్లు బియ్యం పంపిణీ చేయకుండా నల్లబజారుకు తరలించారు. ప్రతి డీలరు వారి మిషన్ నందు పంపిణీ చేసిన వివరాలకు, వారికి వచ్చిన స్టాకు ఎక్కువ ఉండడం కానీ, మిగిలిన స్టాకు డీలర్ల వద్ద నిల్వ లేకుండా పోయింది. అయితే రాష్ట్రంలో ఈ మధ్యనే ప్రభుత్వం మారడంతో అధికార ప్రభుత్వం వారికి రేషన్ షాపులు కేటాయించారు. అయితే గోడౌన్ ఇన్‌ఛార్జిలు బయోమెట్రిక్ మిషన్‌ను నూతన డీలర్లకు అప్పచెప్పే సమయంలో మిషన్ నందు స్టాకును కొత్త వివరాలను కొత్తగా వచ్చిన డీలర్లు సరిచూసుకున్నారు. ఎక్కువ రేషన్‌షాపులలో స్టాకు ఉన్నట్లు చూపించడం, ఆ మేరకు సరుకు నిల్వ లేకపోవడంతో ఆ స్టాక్‌తో మాకు సంబంధం లేదనడంతో సమస్యను తాత్కాలికంగా పరిష్కరించే ందుకు రెవెన్యూ అధికారులూ స్టాకునంతా మధ్యాహ్న భోజన పథకానికి ఇచ్చినట్లుగా వివరాలు సర్ది కొత్త డీలర్లకు జీరో చూపించి మిషన్లను అప్పచెప్పారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి వారి స్టాకు తీసుకుందాం.. అంటే గతంలోనే స్టాకు ఓపన్ బ్యాలెన్‌సగా దాదాపు 20 నుండి 50 క్వింటాళ్లు చూపించడంతో ఖంగు తింటున్నారు. చేసేదేమీ లేక మండల విద్యాశాఖ అధికారుల వద్దకు వెళ్లి వారి బాధ చెప్పుకుంటే వాళ్లు.. వీళ్లు కలిసి రెవెన్యూ అధికారుల దగ్గరికి వెళ్లి పరిస్థితి ఏమిటి అని వివరణ కోరితే కొన్ని రోజులు ఓపిక పట్టండి.. కొంత మీరు కూడా నష్టం భరాయించండి అని అధికారులు చెప్పడంతో, మేము ఎందుకు భరించాలి అని అడిగితే.. తప్పదు ఏమి చేయలేము అని అధికారులు బుకాయిస్తుండడంతో ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది.

**- ఎమ్మెల్సీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పలితం శూన్యం :** పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ఈ విషయం తెలిసి డీఆర్డీఏ సమావాఏశంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంగా సంబంధిత నిత్యావసర సరుకుల పంపిణీ అధికారి కూడా వాస్తవాన్ని తప్పు దొర్లినట్లుగా ఒప్పుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించినా ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే అధికారులు ఈ విషయమై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

- లోటును ఎవరు భరాయించాలి : గతంలో జరిగిన పాపాన్ని ప్రస్తుతం ఎవరు భరాయించాలన్నదే ప్రశ్నార్థకంగా మారింది. సంబంధిత అధికారులు విచారణ చేసి తప్పు ఎక్కడ దొర్లిందో గుర్తించి తప్పు చేసిన వారి నుండి రికవరీ చేయడమో లేక తప్పు అందిరిదీ అన్నట్లుగా సర్దుబాటు అని చెప్పి నష్టాన్ని లెక్కల్లో చూపించకుండా అధికారులు మమ అనిపించే అవకాశం కూడా ఉంది. ఏదిఏమైనప్పటికీ త్వరితగతిన దీనిపై ఒక నిర్ణయం తీసుకుని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఆటంకం లేకుండా చేసి విద్యార్థులకు అందే మధ్యాహ్న భోజనంలో ఇబ్బంది లేకుండా చేసి ఎవరో చేసిన పాత పాపాన్ని విద్యార్థులకు శాపం కాకుండా చూడాలని మేధావులు కోరుతున్నారు.

## కొదమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది మాజీ ఎమ్మెల్యే

**యర్రగుంట్ల నవంబర్ 12 తర్వాత**



రైతులను కూటమి ప్రభుత్వం నిలువునా ముంచేసిందని, రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుదీర్ రెడ్డి మంగళవారం అన్నారు. గ్రామ రెవిన్యూ సదస్సులో భాగంగా నిడ్జి సచివాలయానికి విచ్చేసిన డిప్యూటీ తహశీల్దార్ యామిని కి వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతులకు మేలు చేస్తామని నమ్మించి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులను దగా చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు రైతు భూ సర్వే సమస్య, మాటిగేషన్ సమస్యలను పరిష్కరించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు భరోసా అందజేసిన ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన 20000 రైతు భరోసాను రైతులకు అందజేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్లో రైతులకు ఇచ్చిన సెనగ విత్తనాలు నాణ్యత లేకపోవడం వలన పంట వేసి పది రోజులు దాటిన ప్రభుత్వ సరఫరా చేసిన విత్తనాలు మొలకెత్తలేదని, దీనివల్ల రైతులు చాలా నష్టపోయారన్నారు. ఈ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసిందని ఆయన ధ్వజమెత్తారు

## జనసేనలోకి ఓ ప్రముఖ నే!!

**పెనగలూరు, నవంబర్12, ప్రభాతవార్త:** పెనగలూరుకి చెందిన ఒక ప్రముఖ రాజకీయవేత్త ఈ మాసం 24 లేదా 25వ తేదీన జనసేన తీర్థం పుచ్చుకోనున్నాడు అని తాజా సమాచారం. వివరాల్లోకి వెళితే కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ కి కంచు కోట అయిన పెనగలూరులో పరంపరగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మండలంలో సింహభాగం నాయకుల గా పని చేశారు. నేడు దానికి భిన్నంగా కాంగ్రెస్ కోటకి బీటలు బారుతున్నాయి. మండలంలోనే పేరుగాంచిన రాజకీయ నేపథ్యం ఉన్న నాయకుడు జనసేనలోకి రాబోతున్నాడు అని సమాచారం. ఈ నెల 24 లేదా 25న పెనగలూరు మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయి నాయకులు సమక్షంలో అంగరంగ వైభవంగా చేరికలు ఉంటాయి అని కొందరి నుండి వచ్చిన విశ్వసనీయ సమాచారం. కానీ ఆయన జనసేనలోకి కాదు టిడిపిలో చేరుతున్నారు అని పలువురు చెప్తున్నారు. ఏది ఏమైనా ఈయన రాకతో కూటమికి మరింత బలం చేకూరబోతుంది. రాబోవు పంచాయతీ ఎన్నికలకి కూడా ఈయన రాక ఉపయోగపడుతుందని ద్వితీయ శ్రేణి నాయకులు అభిప్రాయపడ్డారు. జనసేనలో చేరుతున్నారా లేదా టిడిపిలో చేరుతున్నారా అని తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## రైతులకు ఉచితంగా మినుము విత్తనాల ప్యాకెట్లు పంపిణీ.

**ముద్దనూరు. నవంబర్ 12. ప్రభాత వార్త:** మండలంలోని చింతకుంట గ్రామంలో 100 శాతం రాయితీతో ఉచితంగా మినుము విత్తనాల ప్యాకెట్లను మంగళవారం నాడు పంపిణీ చేసినట్టు ముద్దనూరు ఎడి ఏ, వి. వెంకటసుబ్బయ్య మరియు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఏ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ



చింతకుంట గ్రామంలో మినుము పంట సాగు చేసే రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా విబిఎన్ 8 అనే మినుము రకాన్ని ఉచితంగా అందించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మినుము విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట సాగు చేసి పంట నమోదు చేయించుకోవాలని అన్నారు. అలాగే ప్రతి రైతు తీసుకున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వి.బి.యన్.8 రకం పల్లాకు తెగులు ను తట్టుకుంటుంది అని తెలిపారు. చింతకుంట గ్రామంలో 100 మంది రైతులకు 100 కిట్లు ఉచితంగా గ్రామ సర్పంచ్ టి.రామ చంద్రారెడ్డి మరియు జి.నాగిరెడ్డి, సాన రామ చంద్రుడు చేతుల మీదుగా గ్రామ రైతులకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యమ్ పి ఈ ఓ బి.గంగయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తుమ్మకొండ అంగన్వాడి కేంద్రానికి కుర్చీల వితరణ.

**చిట్వేలి, నవంబర్ 12, ప్రభాతవార్త:** చిట్వేలి మండల పరిధిలోని తుమ్మ కొండ వడ్డేపల్లి అంగన్వాడి కేంద్రానికి క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ ప్రైవేట్ బ్యాంకు వారు 20 పిల్లల కుర్చీలు, 4 ఆఫీసు కుర్చీలు మరియు దుప్పట్లను వితరణ ఇచ్చినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి తెలిపారు. పిల్లల అవసరాన్ని గుర్తించి బ్యాంకు వారు ఔదార్యాన్ని చాటడం అభినందించదగ్గ విషయమని సిడిపిఓ అన్నారు. తాము ఆర్జించిన లాభాలలో కొంతమేర సమాజ



సేవకు ఉపయోగిస్తున్నట్లు సంబంధిత బ్యాంకు ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. తదుపరి పాఠశాల ఆవరణలో చెట్లు నాటారు. కార్యక్రమంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు కొండయ్య, గ్రేడ్ వన్ సూపర్వైజర్ వసుంధరమ్మ, విశాలాక్షి , తుమ్మకొండ టిడిపి నాయకులు మధు, శ్రీనివాసులు, అంగన్వాడి వర్కర్ చంగమ్మ, హెల్పర్ పెంచలమ్మ, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### - ఎంపీడీవో భానుమూర్తిరావు



**కలికిరి, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణ పనులు లబ్ధిదారులు వేగవంతం చేయాలని కలికిరి మండలం ఎంపీడీవో భానుమూర్తిరావు, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డిలు సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం ఎనిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ మండలానికి 1659 ఇళ్లు మంజూరు చేయగా వాటిలో ఇప్పటికి 1005 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. మిగతా ఇళ్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ బిల్లుల్లో ఎలాంటి జాప్యం లేదని లబ్ధిదారులకు, సిమెంటు కడ్డీలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఇంటి నిర్మాణాలు పూర్తయిన వెంటనే లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వెలుగు ఏపీఎం దేవసేన మాట్లాడుతూ హౌసింగ్ లబ్ధిదారులు ఇళ్లు కట్టుకునేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో డ్వాక్రా ద్వారా రుణాలు మంజూరు చేస్తామని లబ్ధిదారులు రుణాలతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఏపీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మేజర్ పంచాయతీ ఈవో అశోక్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారమే గ్రామ సభల ముఖ్య ఉద్దేశం



### - తహసీలార్ మహేశ్వరీభాయ్

**కలికిరి, నవంబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాల్లో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దారు మహేశ్వరీభాయ్ అన్నారు. గుండ్లూరు గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ సైపుల్లా అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల భూములపై రీ సర్వే నిర్వహించడం జరిగిందని ఆ సర్వేలో ఎన్నో భూ సమస్యలు తలెత్తడం జరిగిందన్నారు. ఆ సమస్యలపై రైతుల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వారి సమస్యలు గ్రామాల్లోనే పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ అర్జీలు ఆన్‌లైన్ చేసి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వోలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## బీసీలకు బడ్జెట్‌లో పెద్ద వేయడం శుభ పరిణామం..

**కలికిరి, నవంబరు 12, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లోనే బీసీ కులాలకు రూ.39వేల కోట్ల నిధులు కేటాయించడం ఆ పార్టీకి బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని టీడీపీ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు వాసనూరి చంద్రశేఖర్ అన్నారు. కలికిరిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పెద్దపీట వేశారని కొనియాడారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన.

**చిట్వేలి, నవంబర్ 12, ప్రభాతవార్త:**



చిట్వేలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు ప్రత్యక్షంగా వారి శరీర భాగాలను తాకి ఏది మంచి ఏది చెడు అను విషయాన్ని సిడిపిఓ వివరించారు. ప్రత్యేకించి బాలికల తల్లిదండ్రులు చిన్నతనం నుంచే తమ పిల్లలకు ఇట్టి విషయాలను తెలియపరచాలన్నారు. చెడును గ్రహించే శక్తి కిషోర బాలికల్లో తక్కువగా ఉంటుందని చదువుపై దృష్టి ఉంచి ఉజ్వల భవిష్యత్తును పొందాలని పిల్లలకు సూచించారు. లైంగిక నేరాలు, బాల్యవివాహాలు నిరోధించాలంటే కేవలం బాలికల అవగాహనతోనే సాధ్యమని సిడిపిఓ అన్నారు. అవసరమైతే చట్టాన్ని ఆశ్రయించి రక్షణ పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ హేమలత, బోధన సిబ్బంది, గ్రేడ్ వన్ సూపర్వైజర్ విశాలాక్షి, ఐసిడిఎస్ సిబ్బంది, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైవే రోడ్డు మార్గాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టరు

**వీరపునాయునిపల్లె, నవంబరు 12, ప్రభాతవార్త**



: వీరపునాయునిపల్లె మండలంలోని రాయచోటి-చాగలమర్రి నేషనల్ హైవే రోడ్డు మార్గాన్ని జిల్లా జాయింట్ కలెక్టరు అతిథిసింగ్ మంగళవారం పరిశీలించారు. తంగేడుపల్లె వద్ద నుండి ఉరుటూరు వరకు రోడ్డు మార్గాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూమిని ప్లాట్లుగా విభజించి అమ్మిన వాటిని పరిశీలించారు. అదే విధంగా వీరపునాయునిపల్లె వద్ద రోడ్డుకు ఇరువైపులా బైపాస్‌రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన వాటిని కూడా చూశారు. అదే విధంగా ఇక్కడ రోడ్డుకు ఇరువైపులా వేసిన తాత్కాలిక షెడ్లను కూడా జాయింట్ కలెక్టరు పరిశీలించారు. ఈ షెడ్లు కేవలం డబ్బుల కోసమే ఏర్పాటు చేశారు. అయితే వీటికి డబ్బులు వస్తాయా, రావా అనేది ప్రజలు చర్చించుకుంటున్నారు. కేవలం డబ్బుల కోసమే ఇలాంటివి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు అనుకుంటున్నారు. అదే విధంగా ఇలాంటి వాటిని ఉన్నతాధికారులు ఇప్పటికైనా క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ గతంలోని గూగుల్‌మ్యాప్‌లు సేకరించి తమకు పంపించాలని తహసీల్దారును ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రఘునాథరెడ్డి గంగిరెడ్డిపల్లె రెవెన్యూ సమస్యను జాయింట్ కలెక్టరుకు వివరించారు. గంగిరెడ్డిపల్లె రెవెన్యూ విలేజ్‌లో అమ్మకాలు, కొనుగోళ్లు చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని, రిజిస్ట్రేషన్ ఆఫీసులో గంగిరెడ్డిపల్లె రెవెన్యూ విలేజ్ చూపించకపోవడం వల్ల ఈ సమస్య ఉందని, పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో భానుశ్రీ, వీఎన్‌పల్లె తహసీల్దారు లక్ష్మీదేవి, ఆర్ఐ సుధాకర్, అధికారులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన

**వీరపునాయునిపల్లె, నవంబరు 12, ప్రభాతవార్త :** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్ (సమాజంలో అందరికీ జీవితకాల అభ్యాసంపై అవగాహన) కార్యక్రమంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో కె.చంద్రమౌళీశ్వర్ మాట్లాడుతూ పాఠశాలక వెళ్లే అవకాశాన్ని కోల్పోయిన 15ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న పౌరులు ఈ పథకానికి అర్హులన్నారు. క్రిటికల్ లైఫ్ స్కిల్స్, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ, అవగాహన వంటి వాటిని అందించడం ఈ పథకం లక్ష్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘునాథరెడ్డి, ఈవోపీఆర్డీ ఎ.నాగభూషణ్‌రెడ్డి, ఏపీఎం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ఆహ్వానం

**కొండాపురం, నవంబరు 12, ప్రభాతవార్త :** కొండాపురం శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కొండాపురంలోని హెడ్‌మాస్టర్లు లింగేశ్వర్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డిలకు మంగళవారం గ్రంథాలయ అధికారి ఎం.వరలక్ష్మి ఆహ్వానించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో జరిగే కార్యక్రమాలు, పిల్లలకు నిర్వహించే వివిధ రకాల ఆటల పోటీలను హెడ్‌మాస్టర్లకు వివరించారు. పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## యువతను, మహిళలను మోసగించిన కూటమి ప్రభుత్వం



**వేంపల్లె, నవంబరు 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలో యువతను, మహిళలను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసగించిందని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలనలో సూపర్ 6 పథకాలు ఫ్లాప్ అయ్యాయన్నారు. సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఈ విషయం తెలిసిపోయిందన్నారు. కొన్ని పథకాలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలను కూడా నమ్మించి మోసగించిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద కేటాయింపులు లేవన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై స్పష్టత లేదన్నారు. తల్లికి వందనం పథకం కింద ఏడాదికి రూ.12600కోట్లు కావాల్సి ఉండగా రూ.5387కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుకు రూ.10717 కోట్లు అవసరం కాగా రూ.4500కోట్లు కేటాయించారన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ఇంటింటా సౌభాగ్యం వెల్లివిరియాలంటే ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన అన్నారు.

## పార్టీ సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా

### - జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి

**వేంపల్లె, నవంబరు 12, ప్రభాతవార్త :**



తెదేపా సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా కలుగుతుందని జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి అన్నారు. మంగళవారం గండిరోడ్డులోని ఆయన కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సింగారెడ్డి జయరామిరెడ్డి, అలవలపాడు బాలస్వామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, మల్లంగి భాస్కర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, శేషారెడ్డి, రామగంగిరెడ్డిల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం ప్రయోజనాలను వివరించారు. టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి టీడీపీ రూ.5లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తోందన్నారు. బీమాతో పాటు ఆ కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తోందన్నారు. కనుక ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందాలని సూచించారు. పలువురు చేత సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ జిల్లా అధ్యక్షులు మేదర రవికుమార్, మల్లంగి గోపాల్‌రెడ్డి, పాములూరు చంటి, రెడ్డి కిషోర్, రామాంజనేయులు, గువ్వల మురళి, గువ్వల సుధాకర్, కొండారెడ్డి, సింగారెడ్డి శివకృష్ణారెడ్డి, సింగారెడ్డి ఆదిత్యారెడ్డి, కమతం హరికుమార్‌రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. - వేంపల్లె : తెదేపా సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా కలుగుతుందని వేంపల్లె టీడీపీ యువనాయకుడు యడాల జగదీష్ అన్నారు. వేంపల్లెలోని గరుగువీధిలో మంగళవారం టీడీపీ సభ్యత్వ నమోదును ఆ పార్టీ నాయకులు ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యడాల జగదీష్ మాట్లాడుతూ తెదేపా సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. పలువురితో సభ్యత్వం చేయించారు.

## బద్వేల్ డివిజన్ లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి

**బద్వేలు అర్బన్ నవంబర్ 12 :**

ప్రభాతవార్త : బద్వేల్ డివిజన్ పరిధిలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట డివిజన్ ఉన్నప్పుడు గాని బద్వేల్ డివిజన్ ఏర్పాటు అయినప్పటి నుంచి ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ లేదని, వెంటనే బద్వేల్ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని వారు బద్వేల్ ఆర్డిఓకు వినతి పత్రం ఇవ్వగా ఆయన స్పందిస్తూ వెంటనే సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు తెలిపి కమిటీ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల పట్ల అవగాహన కలిగి దళిత సమస్యల పట్ల పోరాటం చేసే వ్యక్తులను గుర్తిస్తామని మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు కృషి చేయుటకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ డివిజన్ దళిత గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ముండ్లపాటి పిచ్చయ్య, దళిత సీనియర్ నాయకులు బత్తలకూరికేశవయ్య, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఆకా చంద్రశేఖర్, దళిత నాయకులు కాడి సుబ్బయ్య, పోతురాజు ప్రసాద్ తదితరులు పాల్గొని ఆర్డిఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



## భూకబ్జాలను అడ్డుకున్న రెవిన్యూ సిబ్బంది

**రైల్వేకోడూరు,నవంబర్ 12,ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు మండలంలోని గంగరాజుపురం పంచాయతీ లోని సర్వేనెంబర్ 38/1 ప్రభుత్వ పోరంబోకు స్థలాన్ని మంగళవారం కొంతమంది రహస్యంగా కబ్జా చేసి జెసిపిల ద్వారా పనులు చేస్తున్న విషయాన్ని గ్రామస్తులు రైల్వేకోడూరు తాసిల్దార్ కు ఫిర్యాదు చేయగా హుటా హుటిన ఆర్ఐ జయలక్ష్మి, వీఆర్వో సుజిని లు ఆక్రమణ స్థలం వద్దకు వెళ్లి భూ కబ్జా దారులను అడ్డుకున్నారు. ఇటీవల కాలంలో భూకబ్జాలు పెరిగిపోతున్న సందర్భంలో ఎట్టకేలకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ మెహబూబ్ చాంద్ గట్టిగా నిగ వేసి ఆక్రమణలకు గురి కాకుండా చేస్తున్నారు. అదే కోవలో కబ్జా అయ్యే స్థలం వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మెహబూబ్ చాంద్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములను ఆక్రమణ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.

## సిటిఎం పిహెచ్‌సి వద్ద సిఐటియు ధర్నా

### వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మదనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :**



రూరల్ మండలం సిటిఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ పిహెచ్‌సిలో ఉన్న వైద్యాధికారి ఆశావర్కర్స్‌కు సంబంధం లేని పనులు చేయించడమే కాకుండా వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వైద్యాధికారి ఝూన్సిలక్ష్మీతో పాటు సిహెచ్‌ఓ అరుణ, సూపర్‌వైజర్ సుమతిలపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఓపి డ్యూటి రద్దు చేయాలని వేధింపులకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు ఆశా కార్యకర్తలకు న్యాయం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆశావర్కర్స్ యూనియన్ నాయకురాలు రమామణి, గాయత్రి, ప్రసన్న, రమాదేవి, అమరావతి, పార్వతి, జానకి, నిర్మల పాల్గొన్నారు.

## జేఎల్ఎం గ్రేడ్-2లకు పాత సర్వీస్ రూల్స్ అమలు చేయాలి



**మదనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :** జేఎల్ఎం గ్రేడ్-2లకు ఏపిఎస్ఈబి పాత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో భాగంగా 7329 ఎనర్జీ అసిస్టెంట్స్ సెక్రటరీలు నియమింపబడ్డారని ఇందులో పనిచేసే 18 క్యాటగిరిలకు చెందిన ఉద్యోగులు వారికి కేటాయించిన సచివాలయ పరిధిలోని విధులను మాత్రమే నిర్వహిస్తున్నారన్నారు. కానీ ఎనర్జీ సెక్రటరీలు మాత్రం సచివాలయం దాటి 15కిలోమీటర్లు పైబడి సీనియర్ విద్యుత్ ఉద్యోగులు పనిచేసే పనిని చేస్తున్నారన్నారు. ఇప్పటికే పలు రకాల విద్యుత్ ప్రమాదాల్లో వందమంది వరకు ప్రాణాలు కోల్పోయారన్నారు. మరో 200మంది శరీర బాగాలు, అంగవైకల్యం పొందారన్నారు. ఎనర్జీ అసిస్టెంట్స్ సెక్రటరీలకు పాత ప్రమోషన్ చానల్ కల్పించి పదోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన హెచ్‌ఆర్ కమిటీ మినిట్స్‌లో పేర్కొన్న మెడికల్ కన్వల్సన్ అలవెన్స్‌లు ఇవ్వాలని, విద్యార్థత కలిగిన వారికి కన్వర్షన్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## సిఎం సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మదనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం నిర్వహించిన ఎన్‌డిఏ శాసనసభా పక్ష సమావేశంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికగా ఆసెంబ్లీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాసనసభా, మండలిలో అనుసరించే వ్యూహం, రాజకీయ పరిణామాలు, బడ్జెట్‌పై చర్చించారు. సిఎంతో పాటు డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌పై దాడి ఇద్దరికి రిమాండ్



**కురబలకోట, నవంబర్ 12 ప్రభాతవార్త :** ఓపెన్ డ్రింక్ చేస్తున్న యువకులను పట్టుకొన్న కానిస్టేబుల్ లక్ష్మీనారాయణపై దాడిచేసిన ఇద్దరిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్ఐ మాట్లాడుతూ అంగళ్ళు వద్ద అర్ధరాత్రి వరకు బహిరంగంగా మద్యం సేవిస్తుండగా పీసి లక్ష్మీనారాయణ వెళ్ళి వారిని తరిమివేయడం జరిగిందన్నారు. కొంతదూరం వెళ్లి తిరిగొచ్చి కానిస్టేబుల్‌పై నరేష్, సురేష్‌లు దాడి చేయగా అరెస్టు చేశామన్నారు.

## అంగళ్ళు ఘటనలో 11మంది విద్యార్థులపై కేసు

**కురబలకోట, నవంబర్ 12 ప్రభాతవార్త :**



ఓ కళాశాలలో సెక్యూరిటీ గార్డుపై కొందరు విద్యార్థులు మూకుమ్మడిగా దాడిచేసి గాయపరిచిన సంగతి తెలిసిందే. ఘటనపై ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్ దర్యాప్తు చేపట్టి 13మంది వినద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం 11మందిపై ఎస్ఐ కేసు నమోదు చేశారు. గతంలో మాదిరి స్వచ్ఛగా బయటకు పంపివ్వడం లేదని కొత్తగా వచ్చిన సెక్యూరిటీ శ్రీకాంత్‌పై విద్యార్థులు దాడిచేసి తీవ్రంగా కొట్టి గాయపరిచారని ఎస్ఐ తెలిపారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం : ఎస్ఐ రామకృష్ణ


**గాలివీడు, నవంబర్ 12(ప్రభాతవార్త):**



క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని గాలివీడు ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రవిచంద్ర సీబీఎస్ఈ పాఠశాల, గౌతమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను కలిపి గౌతమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రాంగణంలో 2024-25 సంవత్సరానికి సంబంధించిన క్రీడా పోటీలను పాఠశాల యాజమాన్యం సైజుథామస్, శింటోఇమ్మాన్యుయేల్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలకు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో మెలగి నేటి భారత భావిపౌరులుగా తయారు కావాలన్నారు. ఈ పాఠశాల యాజమాన్యం క్రీడలకు ఇంత ప్రాధాన్యం ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ లిజాజాయ్, లిక్సన్‌పాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ మంత్రికి వినతిపత్రం ఇచ్చిన ఏఐటిసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ : కామ్రేడ్ వెంకటసుబ్బయ్య

**ఎర్రగుంట్ల నవంబర్ 12 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సోమవారం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను కలిసి వినతి పత్రం అందించిన సిమెంట్ రంగ కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి దృష్టికి కార్మికుల కనీస వేతనాల జీవో 11 ను గత 13 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో విడుదల చేశారని అప్పటినుంచి ఇంతవరకు సవరణ చేయలేదని అందుమూలన కార్మికులకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతన సవరణ జరపాలని, ప్రస్తుత వేతనాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున జీవో నెంబర్ 11 సవరించి తమ న్యాయం చేయాలా చేయాలని కోరగా. మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా తన వంతు కృషి చేస్తానని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ రంగ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి జిల్లా కన్వీనర్ ఎంవిసుబ్బారెడ్డి, ఎర్రగుంట్ల ఐసిఎల్ కార్మికులు షరీఫ్, మురళి, గుర్రప్ప పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆశయాలు, సిద్ధాంతాల మేరకు లక్ష్యసాధనకు కృషి చేయాలి
### - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు, సిద్ధాంతాల మేరకు ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యసాధనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. గత ఆగస్టు మాసలో విజయవాడలో రాష్ట్ర సీఎం అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా నిర్దేశించిన అంశాలు, వాటిపై తీసుకున్న చర్యలు తదితరాలో కలెక్టర్ సమీక్షించారు. ఈ మాసాంతంలోగా జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం ఉన్నందున ఆయా విభాగాలకు సంబంధించిన అంశాలు, తీసుకున్న చర్యలు, ప్రస్తుత స్థితిపై సమగ్ర నివేదికలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేసీఆదర్శరాజేంద్రన్,సీపీవో వెంకట పెద్దయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 14 నుంచి 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**సుండుపల్లి, నవంబర్ 12, ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని టీ సుండుపల్లి శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరపబడతాయని గ్రంథాల అధికారి రెడ్డి శేఖర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరసనం, చిత్రలేఖనం, పద్య పోటీలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించ బడతాయని అనంతరం ఈ నెల 20వ తేదీన విజేతలకి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు కావున పోటీలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు అందరూ చక్కగా ప్రిపేరై బాగా రాయాలని తెలిపారు.

# అధికారులు అపార్ ఐడీ కార్డులపై దృష్టి పెట్టండి
## - అన్ని శాఖల అధికారులతో సమావేశమైన కలెక్టర్ శ్రీధర్





**ఓబులవారిపల్లె, నవంబరు 12, ప్రభాతవార్త:** అన్ని శాఖల అధికారులు, ప్రజా సమస్యల పరిష్కార మార్గాలు చూపాలని అలాగే విద్యాశాఖ అన్ని శాఖల అధికారులు అపార్ కార్డులపై దృష్టి పెట్టాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన ఓబులవారిపల్లె తహసీల్దారు కార్యాలయాలలో అన్ని శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. శాఖాపరమైన అధికారులతో సమీక్షించి పలు సమస్యలపై దృష్టి పెట్టి ముఖ్యంగా రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టీంలు వేసి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అనంతరం ఐడీ కార్డులు 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ అపార్ కార్డులు, ఆధార్‌కార్డులు అనుసంధానం అయ్యేలా వారు బయో డేటాలు వారి నంబరు నమోదు చేయగానే వివరాలు వచ్చేలా తయారు చేయాలన్నారు. ప్రజలకు అందు బాటులో ఉండి అన్ని విధాలా మౌలిక, ఇతర సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. ముఖ్యంగా హౌసింగ్ రోడ్లు వృద్ధులకు పింఛన్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కార మార్గాలు చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దాం శ్రీధర్‌రావు, ఎంపీడీవో మల్లిరెడ్డి, ఆర్.ఐ.రామ్మోహన్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామాపురం పుణ్యక్షేత్రంలో భక్తిశ్రద్ధలతో ఉత్తర ద్వార దర్శనం



**కమలాపురం, నవంబరు 12, ప్రభాతవార్త:** కమలాపురం మండల పరిధిలోని శ్రీ రామాపుర పుణ్యక్షేత్రంలో కార్తీక మాస శుక్ల ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. శుక్ల ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భక్తులకు తగిన ఏర్పాట్లను ఆలయ ప్రధాన సేవకులు ఏర్పాటు చేశారు. మహావిష్ణు స్వరూపుడైన శ్రీమహాలక్ష్మీ సమేత మోక్ష నారాయణస్వామిని భక్తులు దర్శించుకున్నారు. శ్రీరామాపురం క్షేత్రంలో ఉత్తర ద్వార ప్రవేశం చేసి శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి వారిని శ్రీవల్లీదేవసేన షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని శ్రీ సంజీవిని మూలికా సహిత వీరాంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు అల్పాహారాన్ని సభ్యులు అందించారు. సాయంత్రం గరుడ వాహనంపై మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి వారిని మాడవీధులలో ఉత్సవం నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## చెంచయ్యనాయుడు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు



**సిద్దవటం, నవంబరు 12, ప్రభాతవార్త:** సిద్దవటం మండలంలోని భాకరాపేట గ్రామంలో రాజంపేట నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆదేశాలతో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా మంగళవారం తెదేపా నాయకులు కాడే చెంచయ్య నాయుడు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు యువతకు భరోసా ఇస్తోందని క్రియాశీలక సభ్యత్వ నమోదుపై కలిగే ప్రయోజనాలను తెలిపారు. ప్రతి ఒక్కరూ రూ.100 చెల్లించి టీడీపీ సభ్యత్వం పొందాలని దీని ద్వారా రూ.5లక్షల బీమా, మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.10వేలు మట్టి ఖర్చుల కింద ఇస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, ఓబులేసు, సుబ్బరాయుడు, కాడే శీను, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్నానదిలో దేవర రమణయ్య మృతదేహం లభ్యం





**సిద్దవటం, నవంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిద్దవటం మఠం వీధిలో కాపురం ఉన్న దేవర రమణయ్య(63) అనే వ్యక్తి ఈనెల 11వ తేదీ సాయంత్రం జంగాలపల్లె గ్రామ సమీపంలో ఉన్న పెన్నానదిలో మృతి చెందారని ఎస్సై చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఎస్సై మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ రాత్రి నుంచి రమణయ్య కనపడలేదని ఈనెల 11వ తేదీన రమణయ్య 2వ భార్య లక్ష్మీదేవి రమణయ్య మొదటి భార్య కుమారుడు అశోక్‌కు ఫోన్ చేసి మీనాన్న మృతి చెంది పెన్నానదిలో మృతదేహం తేలిందని చెప్పడంతో అతను వచ్చి వారి అక్క జంగాలపల్లె గ్రామ సమీపంలోని పెన్నాదిలోకి వచ్చి చనిపోయింది. మానాన్న అని గుర్తు పట్టారన్నారు. దేవర రమణయ్య మొదటి భార్య సుభద్రమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరందరికి వివాహాలు అయ్యాయి. మొదటి భార్య మృతి చెందడంతో ఆ తరువాత రమణయ్య నెల్లూరు జిల్లా కలువాయి మండలంలో బేల్దారి పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. కలువాయి మండలం మంగళం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి పరిచయమై 2వ వివాహం చేసుకున్నాడు. వీరి ఏడాది నుంచి సిద్దవటంలో కాపురం ఉంటున్నారని తెలిపారు. ఈ మేరకు రమణయ్య మృతదేహాన్ని శవ పరీక్ష కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఆయన కుమార్తె బత్తల లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

## కష్టంతో కాకుండా ఇష్టంతో చదువు చెప్పాలి- ఎంపీడీవో ఫణి రాజకుమారి

**సిద్దవటం, నవంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఎంపీడీవో సభాభవనంలో మంగళవారం అక్షరాస్య నిర్మూలనకై ప్రతి ఒక్కరూ తోడ్పడాలని 15 సంవత్సరాలు పైబడి ఉన్న మహిళలకు సోషల్ మీడియాలో జరుగుతున్న కార్యక్రమాలపై ఆయా గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పించాలని సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఫణి రాజకుమారి మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదువు చెప్పేందుకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాస్యత నిర్మూలనకై చదవడం రాయడం ప్రతి ఒక్కరూ నేర్చుకునే విధంగా సాయంత్రం వేళలో ఒక గంట డ్వాక్రా మహిళా సభ్యులు ఆయా గ్రామాల్లో చదువు రాని వారికి నేర్పించే విధంగా తోడ్పడాలని, శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఒకప్పుడు అక్షరరశ్మి కార్యక్రమం ద్వారా అప్పటి కలెక్టర్ ఏకే ఫరీదా వేంపల్లె మండలంలో ఒక గ్రామం దత్తత తీసుకొని అక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిని-2 అరుణ ఏపీఎం సుజాత, అంగన్‌వాడీ సీడీపీవో శోభారాణి, సూపర్‌వైజర్ శ్రీవిద్య, డ్వాక్రా సంఘాల గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.





## ఆర్యవైశ్య కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా పరిటాల వెంకటసుబ్బయ్య





**బద్వేలు అర్బన్ ,నవంబర్12 (ప్రభాతవార్త):** ఆర్యవైశ్య కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా బద్వేలు మండలంలోని తుమ్మలపల్లె గ్రామానికి చెందిన పరిటాల వెంకట సుబ్బయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆయనను ప్రభుత్వం నుంచిస్టేట్ డైరెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో కూడా అనేక మంది పేదలు ఉన్నారని వారి ఆర్థికాభి వృద్ధికి తనవంతు తోడ్పాటునంది స్తానన్నారు .అలాగే అనేక మంది ఆర్యవైశ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న విషయం తెలిసిందేనని అలాంటి వారిని గుర్తించి వారి సేవలు మరింత మెరుగు పడేలా తమవంతో ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. అంతేగాక ఈ పదవి తన బాధ్యతను మరింతను పెంచిందని, తాను నమ్ముకున్న టీడీపీ పార్టీ తనను గురి ్తంచినముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశా ఖామంత్రి లోకేష్, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ ఆర్యవైశ్యవెల్ఫేర్ అండ్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండ రాకేష్‌లతోపాటు పలువురు కూటమి నాయకులకు ఆయనప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌కు సత్కారం : ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా నియమితులైన పరిటాల వెంకటసుబ్బయ్య మంగళవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ టీడీపీసమన్వయకర్త రితేష్‌కుమార్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు కనమర్లపూటి ప్రసాద్, సీనియర్ న్యాయవాది పీవీఎన్. ప్రసాద్‌తోపాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులను ఆయన కలిసి పలు సమస్యలపై చర్చించారు. అలాగేపరి టాల వెంకటసుబ్బయ్యకు ఆయన మిత్రులు కనమర్లపూటి వినోద్, భార్గవ్, సుదర్శన్, ఓలేటి సురేంద్రకుమార్, ఆర్యవైశ్య వర్తక సంఘంఅధ్యక్షులుకేవి.సుబ్బారావు, దుద్యాల సత్యం, గ్రంది నాగార్జునతో పాటు పలువురువారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**రాయచోటి, నవంబరు 12, ప్రభాతవార్త:** జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది వారి ఆధ్వర్యంలో రాయచోటిలోని ఎన్జీవో కాలనీ సమీపాన గల శ్రీచైతన్య పాఠశాలలో బాల బాలికలకు మంగళవారం చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాల బాలికలకు బాలల హక్కుల గురించి తెలిపారు. పీవో-ఐసీ పి.రామలక్ష్మి మాట్లాడుతూ బాల బాలికల రక్షణ మరియు సంరక్షణ గురించి చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబరు 1098, 112, 100 వివరించారు. కుల మత బేధాలు ఉండకూడదని మరియు సోదర భావంతో మెలగాలని, ఉన్నత స్థానాలను అధిరోహించి క్రమశిక్షణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూలు సిబ్బంది సోషల్ వర్కర్ శైలజ, అవుట్ రిచ్ వర్కర్ అఫిధ, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదిపిరాళ్ల రామచంద్రాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కమలాపురం, నవంబరు 12, ప్రభాతవార్త: కమలాపురం మండల పరిధిలో చదిపిరాళ్ల రామచంద్రాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి ఎం.సరస్వతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జొన్న మరియు సెనగ పంట, శనగ పంటలను పరిశీలించి జొన్నలు కత్తెర పురుగు, మోగి పురుగు, కాండం తొలిచే పురుగు ప్రభావం అధికంగా ఉండడం వలన బారజైడ్ 500 ఎంఎల్ లేదా అంప్లిగ్రో వంద ఎంఎల్ ఉపయోగించి నివారించవచ్చన్నారు. రబీ సీజన్‌కు గాను ఈ పంట నమోదు ప్రక్రియ ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఫసల్ బీమా పథకం కింద వివిధ పంటలకు రైతులు కట్టాల్సిన ప్రీమియంను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మమత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోనీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి
### - జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



రాయచోటి, నవంబరు 12, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా సహకార శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో 71వ అఖిల భారత సహకార వారోత్సవాల వాల్‌పోస్టర్లను సంయుక్త కలెక్టర్ ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ వారోత్సవాలు నవంబరు 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నామని వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖాధికారి గురుప్రకాష్‌రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మధు తదితరులు పాల్గొన్నారు.

## నేడే గ్రామపంచాయితీల అభివృద్ధి పైన ఓరిఎంటేషన్ శిక్షణ

**రాజుపాళెం,నవంబరు12,ప్రభాతవార్త.**

మండల పరిదిలోని అన్ని గ్రామ పంచాయితీలఅభివృద్ధి పైన 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రణాళికను రూపొందించుటకు మండల స్థాయి అధికారులకు,ప్రజాప్రతిని ధులకు,గ్రామపంచాయితీ అదికారులకు నేడు మండల పరిషత కార్యాలయంలో ఎంపిడిఓ రమణారెడ్డి అధ్యక్షతన జిపిడిపి,బిపిడిపి పైన ఓరిఎంటేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించుతున్నట్లు తెలిపారు.

## జరజూర అలంకారం లో శ్రీభవాని శంకరుడు.



**చిట్వేలి, నవంబర్ 12, ప్రభాతవార్త:**

చిట్వేలి మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భవాని శంకర స్వామి దేవస్థానం నందు కార్తీక మాస సందర్భంగా 11 రోజు మంగళవారం స్వామివారు జఠ జూఠ అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. పరమశివుడు గంగను తన శిరస్సుపై బంధించిన ఈ రూపాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ పెద్దలు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

## 14న ములకలచెరువులో
# ఉచిత కంటి వైద్యశిబిరం



**ములకలచెరువు, నవంబర్ 12 ప్రభాతవార్త :** ఈనెల 14న ములకలచెరువులో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తంబళ్లపల్లె జనసేన ఇన్‌చార్జ్ పోతుల సాయినాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ములకలచెరువు హీరో షోరూం వద్ద సాయినాథ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈఉచిత వైద్యశిబిరంలో ఆరోగ్యశ్రీ కార్డు ఉండి అవసరమైన వారికి ఉచిత కంటి పరీక్షలు మరియు, ఉచిత ఆపరేషన్ చేయబడును, డయాబెటిస్, రెటీనా సమస్యలు ఉన్నవారికి ఉచిత వైద్యం చేయబడును ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాయినాథ్ కోరారు.

## సకాలంలో గోకులం షెడ్డు నిర్మాణాలు పూర్తి చేయాలి: ఏపిడి మధుబాబు



**ములకలచెరువు, నవంబర్ 12 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని గోకులం షెడ్డు లబ్దిదారులు సకాలంలో షెడ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని ములకలచెరువు ఏపిడి మధుబాబు లబ్దిదారులకు సూచించారు. మంగళవారం స్థానిక సిఎల్‌ఆర్‌పి భవనం నందు నియోజకవర్గంలోని గోకులం షెడ్లు మంజూరైన లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 280గోకులం షెడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ షెడ్డు నిర్మాణలు త్వరితగతిన పూర్తి ఏసి నాణ్యతతో షెడ్డు నిర్మాణాలు చేపట్టాలని అవగాహన కల్పించారు. షెడ్డు నిర్మాణం పూర్తి చేసిన వెంటనే లబ్దిదారులు సమాచారం అందించాలని కోరారు. రెండు ఆవులకు రూ.1.30లక్షలు, నాలుగు ఆవులు ఉన్నవారికిరూ.1.65వేలు,రూ.2.30లక్షలుప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓలు, లబ్దిదారలు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టిస్తాం..
### - రాజంపేట కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్



**తంబళ్లపల్లె, నవంబరు 12, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, నాయకుల సహకారంతో తెదేపా సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టిస్తామని రాజంపేట టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మండలంలోని కోసువారిపల్లెతో పాటు పలు పంచాయతీలలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. రూ.వంద సభ్యత్వ నమోదు ద్వారా సభ్యునికి రూ.5లక్షల బీమాతో పాటు సభ్యుని కుటుంబానికి విద్య, వైద్యం కోసం పార్టీ అండగా ఉంటుందనిసభ్యులకువివరించారు. తెదేపా సభ్యత్వ నమోదుకు తంబళ్లపల్లె మండలంలోయువకులు,మహిళలు రైతులు, బీసీలు, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట సీనియర్ నాయకులు జయరామిరెడ్డి,స్కూలుకమిటీఛైర్మన్‌గంగులరెడ్డి,ప్రకాష్, యువ నాయకులు జగదీష్, నరేంద్ర నాయుడు, రఫీ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిని చదివించాలి

**దువ్వూరు, నవంబర్ 12, ప్రభాతవార్త:** మండలంలో నిరక్షరాస్యులుగా ఉన్నవారిని గుర్తించి వారికి అక్షరాస్యత అందించాలని ఎంపీడీఓ రామకృష్ణ, ఎంఈఓ రవిశంకర్‌లు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవన్‌లో వయోజన విద్య అనే కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలకు, ఆయాలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వేలి ముద్రలు లేని సమాజాన్ని ఏర్పాటుచేయాలని అందులో భాగంగా ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు గ్రామస్థాయిలో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 భాస్కర్, ఏవో వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**చిన్నమండెం,నవంబర్ 12, ప్రభాతవార్త:** చిన్నమండెం మండలం కేశాపురం పంచాయతీ రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన గుబ్బల మంజుల తన భర్త నరేష్ కనిపించడం లేదని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిన్నమండెం ఎస్సై తెలిపారు.

## చురుగ్గా తెదేపా సభ్యత్వ నమోదు
### - ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు రూ.5లక్షలు బీమా
### - టీడీపీ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి దాది రామయ్య

**కమలాపురం, నవంబరు 12, ప్రభాతవార్త:** కమలాపురం నగర పంచాయతీలోని 1వ వార్డులో చురుగ్గా తెదేపా సభ్యత్వ నమోదు ప్రతి కార్యకర్త తెదేపా సభ్యత్వ నమోదు చేసుకోవాలని కమలాపురం నియోజకవర్గ తెదేపా ప్రచార కార్యదర్శి దాది రామయ్య పేర్కొన్నారు. కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని 1వ వార్డులో కౌన్సిలర్ పరిధిలో టీడీపీ సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డిల ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదును ప్రారంభించడం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదు చేయించుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5లక్షలు బీమాను టీడీపీ చెల్లిస్తుందన్నారు. కావునా ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ పోలయ్య, టీడీపీ కార్యకర్తలు అంకిరెడ్డిపల్లె దేవాంజనేయులు, బాబా, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి భారీ కేటాయింపులు:
### టిడిపి నాయకులు సూర్యనారాయణ రెడ్డి

**అట్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమానికి భారీ కేటాయింపులు జరిగాయని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా మరో రెండు పథకాలైన అమ్మ ఒడి, ఉచిత బస్సు ప్రయాణం పథకానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయించడం సంతోషకర విషయమని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక సంవత్సరానికి 2.94 లక్షల కోట్లతో పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అంచుల్లోకి నెట్టిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి పునర్జీవం పోయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారన్నారు. ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన ప్రజల రుణం తమ ప్రభుత్వం తీర్చుకుంటుందని మంచూరు సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad.
OA No.262 of 2024
Between: Bank of Baroda, Cuddapah Branch,
Cuddapah, Rep by its Authorized Officer ..Applicant
And
M/s SR Fly Ash Bricks & another ..Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1.M/s SR Fly Ash Bricks, Rep by its Prop: Mrs Pusala Santhi,
R/o Sy No.1043/2, 201, Industrial Estate, Urban Sub Dist, Kadapa,
YSR Dist Kadapa-516001
..Defendant/s
Please take the summons in the above O.A.No.262/2024 filed by the applicant for recovery of money of Rs.34,71,731.64/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 16/12/2024.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal
(v) you shall be liable to account for the sale proceeds realized sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
you are directed to appear before this Tribunal at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or through an Advocate and file written Statement on 16/12/2024 at 10.30 am and show cause as to why reliefs prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day
06th of November, 2024
(By order of the DRT - II, Hyderabad)

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad.
OA No.354 of 2024
Between: Bank of Baroda, Cuddapah Branch,
Cuddapah, Rep by its Authorized Officer ..Applicant
And
M/s Shri Vardhini Enterprises Pvt Ltd., and Others ..Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1.M/s Shri Vardhini Enterprises Pv Ltd., Rep by Managing Directors,
38/172/-1, Chinna Chowk, Tirupati Road, Cuddapah-516002
..Defendant/s
Please take the summons in the above O.A.No.354/2024 filed by the applicant for recovery of money of Rs.51,60,886.29/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 16/12/2024.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal
(v) you shall be liable to account for the sale proceeds realized sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
you are directed to appear before this Tribunal at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or through an Advocate and file written Statement on 16/12/2024 at 10.30 am and show cause as to why reliefs prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day
06th of November, 2024
(By order of the DRT - II, Hyderabad)

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

## బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె

**మదనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని విజయభారతి విద్యాసంస్థల వైస్ ప్రిన్సిపాల్ నిశ్చిత సేతు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ లీగ్ నందు రాయల్ చాలెంజస్ జట్టు విజయం సాధించింది. మొత్తం 8జట్లు ఈ లీగ్‌లో పాల్గొనగా నాలుగు లీగ్ మ్యాచ్‌లు నిర్వహించారు. తొలుత జరిగిన సమావేశానికి బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. పిల్లల్లో క్రీడలు మనోస్థైర్యాన్ని ఇస్తాయని పోటీతత్వం పెంపొందింప చేస్తుందని తెలిపారు. ఇలాంటి పోటీల వల్ల విద్యార్థులు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. అనంతరం విజయభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ క్రికెట్‌లీగ్ మ్యాచులు నిర్వహించడం తనకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నిత్యం విద్యతో తలపడే విద్యార్థులు క్రీడల వల్ల మానసిక స్థైర్యంతో పాటు ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. అనంతరం గెలుపొందిన జట్లుకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పాఠశాలల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, బిజెపి బండి ఆనంద్, నర్రీ బాబాయ్, వైసిపి సీనియర్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, గుడ్‌విల్ అజయ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## అందరినీ అక్షరాస్యులను చేయడమే ధ్యేయం

**బద్వేలు రూరల్ ,నవంబర్12 (ప్రభాతవార్త):** అందరినీ అక్షరాస్యులను చేయడమే ధ్యేయంగా ప్రభుత్వంఉల్లాస్ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో, ఎంపీపీలు లు పేర్కొన్నారు. మంగళవారం బద్వేలు పట్టణలోని ఎంపీడీవో నూతన కార్యాలయ భవనంలో ఎంఈవో,ఐసీడీఎస్ సూపర్‌వైజర్, వెలుగు సీసీలు మరియు వీఓఏ ,వాలంటరీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2030 నాటికి అందరినీఅక్షరాస్యులను చేయడమే ధ్యేయంగా వయోజన విద్యలో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లువారు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి 10 మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్ టీచర్ ద్వారా విద్యను అందించాలని తెలిపారు. ఈ నూతన విద్యావిధానంతోప్రతి ఒక్కరూ అక్షరాస్యులు అవుతారని కార్యక్రమంలో భాగంగా ప్రధానంగా బేసిక్ విధానం, డిజిటల్ విద్యావిధానం, అలాగే లీగల్, ఫైనాన్సియల్ విద్యావిధానాల ద్వారా ప్రతి నిరక్షరాస్యులకు విద్యపై మక్కువ కల్పిస్తూమరియు విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ అక్షరాస్యులను చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోపలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ఏజెంటుకు ఐదేళ్ల జైలు శిక్ష

**వాల్మీకిపురం, నవంబరు 12 ప్రభాతవార్తః** బ్యాంకు రుణాలు చెల్లింపులు ఎగవేత కేసు రుజువు కావడంతో ఏజెంటు గిరిప్రసాద్(30) అనే నిందితుడికి రూ.10వేలు జరిమానాతో పాటు ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి గురు అరవింద్ తీర్పు వెల్లడించారు. కేసుకు సంబంధించి ఎస్సై చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలు... 2014 ఏడాదికి ముందు వాల్మీకిపురం సహకార సొసైటీ బ్యాంకు నందు వ్యవసాయ రుణాలు పొందిన 17 మంది రైతుల రుణాలు చెల్లించే క్రమంలో బ్యాంకు ఏజెంఉ గిరిప్రసాద్ కు రుణ కంతులు చెల్లించారు. అయితే రైతులు చెల్లించిన కంతులను ఏజెంటు బ్యాంకుకు చెల్లించకుండా సొంతానికి నగదును వాడేశారు. రుణాలు చెల్లించలేదంటూ బ్యాంకు రైతులకు నోటీసులు ఇవ్వడంతో అప్పట్లో అసలు విషయం బయటపడింది. దీంతో రైతుల ఫిర్యాదు మేరకు ఏజెంటు గిరిప్రసాద్ పై కేసు నమోదైంది. ఈకేసుకు సంబంధించి మంగళవారంనిజనిజాలు నిర్ధారణ కావడంతో నిందితుడు గిరిప్రసాద్‌కు జరిమానాతో పాటు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించారు.



## ఆర్టీసీ డిఎంగా బాధ్యతలు చేపట్టిన కన్యాకుమారి



**బద్వేలు అర్బన్ ,నవంబర్12 (ప్రభాతవార్త):** ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఆర్. కన్యాకుమారి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కడప ఆర్టీసీ డిపోలో అసిస్టెంట్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కన్యాకుమారి సాధారణ బదిలీలలో భాగంగాబద్వేలు డిపోమేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇక్క డ విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు రాయదుర్గం డిపోమేనేజర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనడిఎంగాబాధ్యతలుచేపట్టిన కన్యాకుమారి మాట్లాడుతూబద్వేలుఆర్టీసీలోనెలకొన్న సమస్యల పరిష్కారానికి తోటి సిబ్బందితో కలిసి పరిష్కారానికికృషిచేస్తామన్నారు. అలాగే బస్సుల సకాలంలో సంబంధిత స్థానాలకు చేరుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టి బస్సులలో సమస్యలు లేకుండాచూస్తామన్నారు.

## రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి మండల ఏవో నాగార్చన

**ఖాజీపేట, నవంబర్ 12, ప్రభాతవార్త:** రైతు దగ్గరకే వ్యవసాయ సేవలను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆచరణ పరుస్తూ ఖాజీపేట మండల వ్యవసాయ అధికారిణి నాగార్చన భూమాయ పల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి రైతు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని పథకాల గురించి అవగాహన పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ నాయక్, మండల వ్యవసాయ అధికారిణి నాగార్చన, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శిల్పకళ, వీఏఏ నాగరాజ, జెడ్‌పిఎన్ఎఫ్ సిబ్బంది, సౌజన్య, సుబ్బరత్నమ్మ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రం తాళాలు బద్దలు కొట్టిన తహసీల్దార్

### పంచనామా నిర్వహించి పలు రికార్డులు సీజ్

**రాజంపేట అర్బన్, నవంబర్ 12, ప్రభాతవార్త:** రాజంపేట పట్టణం ప్రధాన రహదారిలోని ఆధార్ నమోదు కేంద్రంలో సవరణల పేరుతో వేల రూపాయలు ప్రజల నుంచి దండుకొని దందాకు పాల్పడిన ప్రధాన రహదారిలోని మీసేవ కేంద్ర తలుపులను తాసిల్దార్ పీర్ మున్ని అధికారుల సమక్షంలో పగలగొట్టారు. రాజంపేట అర్బన్ ఎస్ఐ వెంకటేశ్వర్లుతో పాటు రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ శేషం రాజు, ఏఎస్ఐ వర్మ, వీఆర్ఓ చంద్రశేఖర్ రాజుల సమక్షంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను సీజ్ చేశారు. కేంద్రం మొత్తం క్షుణ్ణంగా పరిశీలించారు. పంచనామా నిర్వహించారు. ఆధార్ కేంద్రంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతామని తాసిల్దార్ పేర్కొన్నారు.



## ఇళ్ల స్థలాలు ఆక్రమణకు గురైనా పట్టించుకోని అధికారులు

**కాశినాయన ,నవంబర్12 (ప్రభాతవార్త):** పోరుమామిళ్ల మండల పరిధిలోని రంగసముద్రం సర్వే నెంబరు 1008/2సీ6లో పేదలకు 2008లో మంజూరైన పట్టాలను కొంతమంది రాజకీయ నాయకులతో ఆక్రమణ చేస్తున్నారు. సంబంధిత స్థల యజమానులు కొన్ని ఆర్థిక కారణాల నేపథ్యంలో నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఈ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని, రానురాను వీటి ధర పెరగడంతో రెవెన్యూ యంత్రాగానికిముడుపులు చెల్లిస్తూ వీటిని ఆక్రమించాలని చూడగా పట్టాదారులు వాటిని నిలుపుదల చేశారు. అయినప్పటికీఈ ఆక్రమణలు ఆగడం లేదని పట్టాదారులు వాపోతున్నారు. ఉన్నతస్థాయి అధికారులు దీనిపై దృష్టి పెట్టిఅర్హులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## రామచంద్రారెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

**కాశినాయన ,నవంబర్12 (ప్రభాతవార్త):** కలసపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామానికి చెందినవైసీపీ సీనియర్ నాయకులు కొండా రామచంద్రారెడ్డి మంగళవారం మృతిచెందారు. ఈ సందర్భంగా ఆయనపార్థివ దేహానికి ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రామచంద్రారెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## రోప్ స్కిప్పింగ్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

**వాల్మీకిపురం, నవంబరు 12 ప్రభాతవార్తః** అంతర్‌జిల్లాల క్రీడా పోటీల్లో వాల్మీకిపురంకు చెందిన విద్యార్థిని దివ్యశ్రీ ద్వితీయస్థానంలో నిలిచి వెండిపతాకం కైవసం చేసుకుంది. వాల్మీకిపురం ఆంధ్రప్రదేశ్ ఉర్దూ గురుకుల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న దివ్యశ్రీ ఇటీవల వెస్టుగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన అంతర్ జిల్ల క్రీడా పోటీల్లో పాల్గొని రైప్ స్కిప్పింగ్ పోటీల్లో విశేషాలు నిలిచింది. అనంతరం వెస్టు గోదావరి ఎస్‌జీఎస్ సెక్రటరీ మల్లేశ్వరరావు చేతుల మీదుగా సిల్వర్ పతకంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకుంది. ద్వితయ స్థానంలో బహుమతి కైవసం చేసుకున్న దివ్యశ్రీ ఫిజికల్ డైరెక్టర్ సబీహా అంజుమ్‌లను ఆయన అభినందించారు.



## అత్తిరాలలో కార్తీక పౌర్ణమి గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

**రాజంపేట అర్బన్, నవంబర్ 12, ప్రభాతవార్త:** జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన అత్తిరాల పుణ్యక్షేత్రంలో ఈనెల 15న కార్తీక పౌర్ణమి వేడుకలను ఘణంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం కార్తీక పౌర్ణమికి సంబంధించి గోడ పత్రాలను దేవదాయ, పర్యాటక శాఖ, స్థానిక గిరి ప్రదక్షణ మండలి సభ్యులు గోడ పత్రాలను ఆవిష్కరించారు. కార్తీక పౌర్ణమి రోజు ఉదయం నుంచే ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభం అవుతాయన్నారు. సాయంత్రం చీకటి పడిన తర్వాత అత్తిరాల గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్తులతో కలిసి నిర్వహిస్తారు. అనంతరం బాహుదా నదికి గంగా హారతి ఇస్తారు. గిరి ప్రదక్షణలో పాల్గొనే భక్తులకు గిరి ప్రదక్షణ మండలి ఆధ్వర్యంలో ఆహార ఏర్పాట్లు కూడ చేసేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ జిల్లా కమీషనర్ విశ్వనాథ్, జిల్లా పర్యాటక శాఖ అధికారి కొండారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు పద్మనాభ స్వామి, గిరి ప్రదక్షణ మండలి అధ్యక్ష కార్యదర్శులు సిద్ధ లింగారెడ్డి, పోకల ప్రభాకర్, కోశాధికారి నంద కిశోర్, మాజీ అత్తిరాల పాలకవర్గ చైర్మెన్లు పూల నరసింహులు, కొవ్వూరు సుబ్రమణ్యం తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అక్షరాస్యత శాతాన్ని పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయం




**గోపవరం ,నవంబర్12 (ప్రభాతవార్త):** ప్రస్తుత రోజులలో ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా ఉండాలని లేకపోతేకొంతమంది వారిని మోసం చేసే అవకాశం ఉందని ఇందుకోసమే ప్రభుత్వం ప్రత్యేక చొరవతీసుకుని ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా చేసేందుకు ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించినట్లు డివిజనల్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో రామనాథరెడ్డి, విస్తరణాధికారి హాసీనాలు పేర్కొన్నారు. మంగళవారం స్థానికమండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ, విఓఏల కమ్యూనిటి కో ఆర్డినేటర్లకు వయోజన విద్యపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2030 నాటికి అందరినీఅక్షరాస్యులను చేయడమే ధ్యేయంగా వయోజన విద్యలో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లువారు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి 10 మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్ టీచర్ ద్వారా విద్యను అందించాలని తెలిపారు. ఈ నూతన విద్యావిధానంతోప్రతి ఒక్కరూ అక్షరాస్యులు అవుతారని కార్యక్రమంలో భాగంగా ప్రధానంగా బేసిక్ విధానం, డిజిటల్ విద్యావిధానం, అలాగే లీగల్, ఫైనాన్సియల్ విద్యావిధానాల ద్వారా ప్రతి నిరక్షరాస్యులకు విద్యపై మక్కువ కల్పిస్తూమరియు విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ అక్షరాస్యులను చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోవయోజన విద్య సూపర్ వైజర్ ప్రకాష్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కేదారేశ్వర స్వామి నోములు

**వాల్మీకిపురం, నవంబరు 12 ప్రభాతవార్తః** స్థానిక కోనేటి వీధిలో వెలసిన శ్రీలక్ష్మీకామేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకుని ఏకాదశి మంగళవారం కావడంతో మహిళలుసామూహిక కేదారేశ్వరస్వామి నోములు నోచుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవతో కార్యక్రమాలు ప్రారంభించి స్వామివారికి పంచామతాభిషేకం, బిల్వార్చ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో ముస్తాబైన కేదారేశ్వరస్వామి వారు మంగళవాయిద్యాల నడుమ ఆలయ ఆస్థాన మండపంలో అధిరోహింపచేశారు. ఆస్థాన మండపంలో సామూహికంగా మహిళలు కేదారేశ్వర నోములు నోచుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు శీనాస్వామి కేదారేశ్వర వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు. ఈకార్యక్రమంలో అర్చకుల గోనవరపు శీనాస్వామి, భక్తులు మహిళలు అధికసంఖ్యలోపాల్గొన్నారు.

## మినుము పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



**పెండ్లిమర్రి, నవంబరు 12, ప్రభాతవార్త:** పెండ్లిమర్రి మండలంలోని పెండ్లిమర్రి గ్రామంలో ఉన్న కర్నాటి వెంకట సుబ్బారెడ్డికి చెందిన మినుము పంటను జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు పరిశీలించారు. మంగళవారం పంటను పరిశీలించి రైతుకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం రైతులు రబీలో వేసే పంటలకు ట్రైకో డెర్మా విరిడిలో విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్య సర్వేపై సిబ్బందికి సహకరించాలి

**- పెండ్లిమర్రి ప్రాథమిక కేంద్ర డాక్టర్ ప్రసాద్ తెలిపారు**

**పెండ్లిమర్రి, నవంబరు 12, ప్రభాతవార్త:** నవంబరు 14 చిల్డ్రన్స్‌డే సందర్భంగా మన ప్రభుత్వంఎన్‌సీడీ 3.0 సర్వేని ప్రారంభిస్తోందని ఎపెండ్లిమర్రి ప్రాథమిక కేంద్రం డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఇందులో ముఖ్యంగా స్కూల్ పిల్లలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఆరోగ్య కార్డులుఇస్తారని ప్రతి ఇంటికి వచ్చి ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు హెల్త్ సర్వే నిర్వహిస్తారన్నారు. అన్ని రకాల క్యాన్సర్ల గురించి అవగాహన కల్పించి అవసరమైన వారికి పరీక్షలు కూడా చేస్తారని కావునా ప్రజలు ఈ సర్వేలో ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

## కార్తీకమాసంలో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**బద్వేలు అర్బన్ ,నవంబర్12 (ప్రభాతవార్త)** : కార్తీకమాసం పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు బద్వేలు ఆర్టీసీ నుంచిప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసీ డీఎం కన్యాకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 15న అరుణాచలం, పెంచలకోన, శ్రీకాలహస్తి, కాణిపాకం,గోల్డెన్ టెంపుల్ వెళ్లేందుకు సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయగా , అలాగే 24వ తేదిన మహానంది, శ్రీశైలం,ఓంకారం,అలాగే 15,18,25 తేదిలలో బ్రహ్మంగారిమఠం, సిద్దేశ్వరం, భైరవ కోన, నారాయణస్వామి మఠం, నర్రవాడతో పాటు పంచారామాలు , లంకమల, తదితర ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. వివరాలకు 9959225779,738286104,7337492816 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఇడమడకలో పొలం పిలుస్తుంది

**దువ్వూరు, నవంబర్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో మంగళవారం నాడు పోలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఆమర్‌నాథ్ రెడ్డి జరిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పైరులో ఆకుముడత పురుగు ఆశించి ఉన్నదని దాని నివారణ చర్యలు రైతులకు తెలిపారు. అధిక మోతాదులో నత్రజని వాడరాదని తొలి దశలో కొనలు తుంచి నాటడం వల్ల పురుగు యొక్క గుడ్డును నివారించవచ్చు అన్నారు. అలాగే మొదటి పిచికారిలో వేప నూనె 1000పీపీఎం ఐదు ఎం.ఎల్ కలిపి పైరుపైన పిచికారి చేసుకోవాలని అలా చేసుకుంటే ఆకుముడత పురుగు గుడ్డును నివారించవచ్చును అన్నారు. ప్రస్తుతం విస్తృతంగా పురుగు పైన ఆశించి ఉన్నదని కావున ఫ్లూ బెండమయిడ్ 1.5ఎంఎల్ వరియు 13:0:45 5గ్రామ్ పిచికారి చేయాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ ఉద్యాన సుబ్బిరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.



## పంచాయతీలో రెండు టెండర్లు ఖరారు

**పీలేరు, నవంబరు 12ప్రభాతవార్తః** గ్రామ పంచాయతీలో ప్రజా ప్రయోజనాల వస్తువులు సరఫరా కోసం రెండు టెండర్లను ఖరారుచేసినట్లు పంచాయతీ కార్యదర్శి గురుమోహన్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 4 నెలల 20 రోజులకు వస్తువుల సరఫరా నిమిత్తం సోమవారం పంచాయతీ కార్యాలయంలో టెండర్లు నిర్వహించామన్నారు. ఇందులో రక్షిత మంచినీటి సరఫరా పరికరాలు,ప్రజా ఆరోగ్య పరికరములు, రక్షిత మంచినీటి సరఫరా మోటరు పంపుసెట్లు మరమ్మతులకు సంబంధించి టెండర్లను నిర్వహించారు. ప్రజారోగ్య పరికరముల సరఫరాకు రెండు దరఖాస్తులు అందగా అందులో నిబంధనల మేరకు తక్కువ కొటేషన్ చేసిన మదనపల్లె స్వాతి ఎలక్ట్రికల్స్ అండ్ హార్డువేర్స్‌కు మంచినీటి సరఫరా పరికరాల కోసం తక్కువ ధరతో టెండర్లు వేసిన శ్రీశ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ వారికి టెండర్లను ఖరారుచేసినట్లు కార్యదర్శి తెలిపారు. రక్షిత నీటి సరఫరా మోటరు పంపుసెట్ల మరమ్మతులకు సంబంధించిన టెండర్ కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదన్నారు. ఈకార్యక్రమంలో పీలేరు మండల విస్తరణాధికారి లతీఫ్‌ఖాన్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నౌషాద్, టెండరు దారులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాల్ని వద్ధి చేయాలి

**పీలేరు, నవంబరు 12 ప్రభాతవార్తః** విద్యార్థుల్లో దాగి ఉన్న విద్యా నైపుణ్యాల్ని వద్ధి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులకు ఉందని ఏపీ స్టాల్(ఏపీఎస్ఏఎల్‌టీ) సమన్వయకర్త చిన్న బ్రహ్మయ్య తెలిపారు. మంగళవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ వత్తి నైపుణ్యాభివద్ధి కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు ఫిర్కే(ఎఫ్ఔఆర్‌కేఐ) యాప్ నిర్వహణలో వారికున్న అనుమానాల నివత్తికైసమీక్ష చేశారు. ప్రపంచ బ్యాంకు పాక్షక సాయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సపోర్టింగ్ ఆంధ్రాస్ లర్నింగ్ ట్రాన్స్‌ఫర్ మిషన్(ఏపీసాల్ట్) ద్వారా ఉపాధ్యాయ వత్తిలో విద్యాభివద్ధికి , విద్యార్థులకు సులభ పద్ధతిలో గణిత శాస్త్రం ఫిర్కే యాప్‌లో కొన్ని రకాల వీడియోలు పొందుపరచడం జరిగిందన్నారు. వాటిని వినియోగించి బోధనా పద్ధతిలో తగిన మార్పులు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓలు లోకేశ్వర్‌రెడ్డి,బి.పద్మావతమ్మ, సీఆర్పీలు మురళీధర్‌రాజు అశోక్, మాధవి, నాగరాజు, సిబ్బంది తాజూన్, శిరీష, మండలంలో తెదేపాకి ఎంపికైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి సందర్బంగా అన్నదానం





**బ్రహ్మంగారిమఠం ,నవంబర్12 (ప్రభాతవార్త):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో తమిళనాడుట్రస్ట్ ఆద్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామి 416వ జయంతి సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ జయరామన్, కోశాధికారి సుందర్‌రాజన్, సెక్రటరీ రవిచం ద్రన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి జయంతి సందర్భంగా గత 11 సంవత్సరాలు ఈ అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరంలోగే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమం చేపట్టేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. స్వామివారి కృపతోనే తమకు ఈ కార్యక్రమం సాధ్యమవుతోందని ఈ కార్యక్రమంలో భక్తులందరూపాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వీరబ్రహ్మేంద్ర నామస్మరణతో జయంతి మహోత్సవాలు

**బ్రహ్మంగారిమఠం ,నవంబర్12 (ప్రభాతవార్త):** భూత, భవిష్యత్ , వర్తమాన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి శోడషోత్తరచతుశ్శత (416) జయంతి మహోత్సవాలు ఆలయఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యాచారి పర్యవేణలో కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితులమంత్రోచ్చారణ మధ్య మంగళవాయిద్యాల నడుమ, రంగురంగుల విద్యుత్ కాంతులతో అత్యంత వైభవంగాఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల ఉత్సవ వేడుకలలో భాగంగా మొదటిరోజు ప్రాత:కాల సమయంలోసుప్రభాత స్తోత్ర పారాయణం, వేద స్వస్తి, ఉపనిషత్ పారాయణం, అనంతరం పూర్వపు మఠాధిపతుల కుమారులు వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య స్వామి, వీరంబొట్లయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి దంపతులతో మరియు గోవిందస్వామి, ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ చేతుల మీదుగా గణపతి పూజ, మహా సంకల్ప పూజలు, దీక్షాధారణ, రక్షా బంధనం, అఖండ స్థాపన ప్రధాన కలశ స్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పొద్దుటూరు వాస్తవ్యులు నాయిని కృష్ణకుమారి చే హరికథా కాలక్షేపం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.




## ప్రొద్దుటూరు బీసీలకు స్థానం కల్పించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం




**ప్రొద్దుటూరు నవంబర్ 12 ప్రభాతవాజా** జాతీయ బిసి సంక్షేమ సంఘం లో ప్రొద్దుటూరు బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్రస్థాయి పదవులను కట్టబెట్టినట్లు నూతనంగా నియమింపబడ్డ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు సెక్రటరీ జనరల్ వి వెంకట కృష్ణయ్య తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 10న ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు అధ్యక్షతన శ్రీశైలం క్షేత్రం యాదవ అన్న సత్రం సభా భవనంలో రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు ఈ సమావేశంలో రాష్ట్ర మరియు జాతీయస్థాయి నాయకులు పాల్గొని సంఘం బలోపేతంలో భాగంగా జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయి పదవుల నియామకం చేపట్టారని అన్నారు. రాష్ట్రస్థాయి సమావేశంలో బిసి నాయకులు రాష్ట్ర కన్వీనర్ ఆవుల నరసింహారావు మహిళా అధ్యక్షులు డాక్టర్ పద్మలత ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీప్రసాద్ హాజరైనట్లు తెలిపారు ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కడప జిల్లా కన్వీనర్ మాదాసు మురళి జిల్లా ఉపాధ్యక్షులు కాలే దేవానంద్ బీసీ సమాఖ్య ఉపాధ్యక్షులు మేకల సుబ్బరామయ్య యాదవ్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో జారిపడి యువకుడు మృతి.

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త**



లక్కిరెడ్డిపల్లి మండలం.. మండలంలోని కస్తూరి రాజు గారి పల్లి గ్రామం గురవయ్య గారి పల్లికి చెందిన వెంకటేష్ (28) యువకుడు పల్లెకు సమీపంలోని పొలం వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు దగ్గర్లో ఉన్న బావిలోకి జారి పడి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకు స్థానికులు పోలీసులకు సమాచారం చేరవేయడంతో ఎస్ఐ రవీంద్రబాబు తన సిబ్బందితో కలిసి మృతుడి భౌతిక గాయాన్ని పోస్టుమార్టం కొరకు లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయండి

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త**

2024 25 విద్యా సంవత్సరం సంబంధించిన పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు హెచ్ డబ్ల్యు ఓ లు కృషి చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జయప్రకాష్ పేర్కొన్నారు మంగళవారం ఎస్సీ బాలుర హాస్టలను ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు ఇవ్వాలన్నారు ప్రస్తుత ప్రభుత్వంలో నిధులు ఇస్తే ఇబ్బందులుగా ఉన్న వసంత గృహాలు రిపేర్లు చేయిస్తామన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ లు రమేష్ బాబు శ్రీనివాసులు సావిత్రి పాల్గొన్నారు జయ ప్రకాష్